# 28

# సిలువ యొక్క పెద్ద మాటలు, 1

## రోమీయులకు 5:11-21

*"అంతే కాదు; మన ప్రభువైన యేసు క్రీస్తుద్వారా మనము దేవునియందు అతిశయపడుచున్నాము; ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధాన స్థితి పొందియున్నాము" (రోమీయులకు 5:11; KJV).*

### "ప్రాయశ్చిత్తం"

లేఖనముల యొక్క ఆహ్వానము కంటె చరిత్ర అంతటిలో ఆశ్చర్యమైనది మరొకటి లేదు. సిలువ యొక్క లోతుల్లోనికి వెళ్ళుటకు దేవుడు మనలను ఆహ్వానిస్తున్నాడు. మనము అలా చేసినప్పుడు, మనము నిశ్శబ్దంలో స్మృతి తప్పించుకొనిపోతాం. మరియు కృతజ్ఞతతో నింపబడుచున్నాము.

ప్రాయశ్చిత్తం, అనగా, దేవునితో ఒకటిగా చేయబడుట, బైబిలు యొక్క అంశాలలో ఒక గొప్పదైయున్నది. ఇతర మతములలోనుండి క్రైస్తవ్యమును వేరు పరచునటువంటి ఒక సత్యమది. కాలములో ఒక దినమందు – సిలువ యొద్ద, యేసు మరణమందు – పాపముగల మనిషి దేవుని యొక్క నిత్యమైన ప్రేమను చూచుచున్నాడు (యోహాను 3:16).

పాపము పరిశుద్ధతను పాడుచేసి మరియు తొలగించును. పాపముద్వారా, మానవుడు తనకు తానుగా ఒక పరిశుద్ధ దేవునినుండి వేరు చేసుకుంటున్నాడు. దేవుని సన్నిధిలో నిలబడుటకు ఏ పాపికి హక్కు లేదు లేదా కారణము లేదు. పాపములో ఉన్న మనుష్యుడు రక్షణ కలిగియుండగలడా? అలాగైతే, ఎట్లు, ఎప్పుడు, మరియు ఎవరి చేత? సమస్యలన్నిటిలో పాపపు సమస్య గొప్పది, కాని యేసు దానిని పరిష్కరించుటకు చనిపోయాడు.

రక్షింపబడిన వారిని వెదకుటకు యేసు రాలేదు, కాని తప్పిపోయిన పాపులను వెదకుటకు వచ్చాడు (లూకా 19:10). దేవుడు క్షమాపణగల దేవుడనుటకు కల్వరి నమ్మశక్యంకాని ప్రత్యక్షత అయ్యింది. ప్రాయశ్చిత్తం అనునది దేవుని యొక్క ప్రేమ కానుక!

ప్రాయశ్చిత్తం అవగాహన మరియు పరిహారమునకు మించినది. ఎప్పటికి అర్థము చేసుకోలేని విషయమును విశ్వాసము నమ్ముతుంది. అసమగ్రత ధరకు స్పష్టతను కొనుగోలు చేయుటకంటే మనం అర్థం చేసుకోలేని తత్వ శాస్త్రమును అంగీ-కరించుట శ్రేష్ఠం. ప్రాయశ్చిత్తం లేకుండా దేవునితో మనకు నిజమైన సహవాసము

ఉండలేదు. పాపము పొందవలసిన శిక్షను యేసు అనుభవించాడు. కావున, పాపులు సిలువవేయబడుట మీద ఆధారపడియున్నారు. ఒక వేళ పాపులు మరొక మార్గములో రక్షింపబడినట్లైతే, అప్పుడు దేవుడు తన ఏక కుమారుని బలిగా అర్పించుటకు దుష్టుడైయుండును. యేసుని నిందించువారు ఎరుగకనే ఒక లోతైన సత్యమును ప్రకటించారు: “వీడితరులను రక్షించెను; తన్ను తాను రక్షించుకొనలేడు” (మార్కు 15:31; చూడు లూకా 23:35). మన ప్రభువునకు సమాన హోదాగల వారు మరియు పోటిగలవారు లేరు. ఆయన యూదా గోత్రపు సింహమైయున్నాడు (ప్రకటన 5:5), కాని ఆయన దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల కూడా అయియున్నాడు. సింహముతో మనము ఎక్కువ సులభముగా గుర్తించగలము. ఎలాగైనా, విజయము సింహము ద్వారా రాలేదు కాని, గొఱ్ఱెపిల్లతో వచ్చింది (1 పేతురు 1:18, 19). గొఱ్ఱెపిల్లను గూర్చి గొప్ప బోధ ప్రకటన గ్రంథమందున్నది.[1]

“ప్రాయశ్చిత్తం” అను పదమునకు “పరిహారం చేయుట, సరిచేయుట, తప్పుచేసిన వారి కొరకు శాంతిపరచుట” అని అర్థం. “దేవుడు మంచివాడు” అని ప్రాయశ్చిత్తం తెలుపుచున్నది. ఆయన మన సమస్య యెడల మంచివాడైయున్నాడు – మన సమస్య పాపము. సమస్యకు ఆయన మంచి పరిష్కారమైయున్నాడు – ఆ పరిష్కారము సిలువ. ప్రాయశ్చిత్తం ఒక వజ్రములాంటిది: ఒక కోణములో నుండి దానినంతటిని మనము చూడలేము. సిలువ యొక్క ఒక లక్షణమును యితరుల లక్షణములతో నొక్కి చెప్పుట ద్వార ప్రధాన తప్పులు వచ్చాయి. యేసు ఒక సిలువ మీద మరణించాడు – అది చరిత్రాత్మకమైనది. యేసు నాకొరకు మరణించాడు – అది రక్షణ అయ్యున్నది. యేసు మన అందరికొరకు మరణించాడని మనము విశ్వసించుటకు మరియు అంగీకరించుటకు నేర్చుకోవాలి.

## ప్రాయశ్చిత్తం మరియు నిరూపణ

రోమీయులకు వ్రాసిన పత్రిక లేఖనములకు కేంద్రమై ఉండగా రోమీయులకు 3:20–26 వచనములు రోమా పత్రికకు ముఖ్యాంశం. ఈ వచన భాగములో పౌలు పదసంబంధమును ఉపయోగించాడు “... తాను నీతిమంతుడును ... నీతిమంతునిగా తీర్పుతీర్చువాడై యుండుటకు ...” ప్రాయశ్చిత్తం న్యాయం మీద కట్టబడును. “నీతిమంతులుగా తీర్చబడుట” మరియు “నీతి” అనే ప్రయోగాలు ప్రాథమికంగా బైబిల్లో ఒకే రూపంలో వాడబడింది. స్పష్టముగా, నీతిని బోధించకుండ నీతిమంతునిగా తీర్చబడుటను బోధించలేరు. దోషులను దేవుడు ఎలాగు నీతిమంతులని తీర్చగలడు? కాలము మరియు క్షమాపణ గుణము పాపమును రద్దుచేయలేదు. పాపము స్థిరపరచబడలేదు. దేవుడు కూడా పాపమును స్థిరీకరించలేదు. పాపమునకు పరిహారము చెల్లించబడాలి మరియు పాపము శిక్షించబడవలెను. యేసు దానికి అంతటిని చెల్లించాడు! కావున దానికి దేవుని యొక్క సమాధానము సిలువ అయియున్నది.

మన సంస్కృతి ఈ సత్యమునకు తొట్రిల్లుతుంది (1 కొరింథీయులకు 1:22–25). పాపమందు పడియున్నాడని మానవుడు తనకు తానుగా చూచుకొనలేదు.

"నిన్ను నరకమునకు అనుమతించుటకు దేవుడు చాలా మంచివాడైయున్నాడని" విశ్వవ్యాప్త మతము చెప్పుచున్నది కాని, పరిశుద్ధ దేవుడు పాపమును శిక్షించకుండా అనుమతించడు. దేవుడు ఒక న్యాయవంతుడైన దేవుడైయున్నాడు. "దేవుని ప్రేమ కలిగినవాడు మరియు పాపమును ఉపేక్షించడు"! దయ న్యాయమును మోసము చేయదు. ఆయన ఏమైయున్నాడో దానికంటే దేవుడు తక్కువ కాడు. న్యాయమనునది ఒక ఉద్రేకపూరితమైన ప్రేమ కంటే అధికమైన సూత్రము. న్యాయము ఏది కోరునో, కృప అనుగ్రహించును. మానవుడు ఏమి చేయలేడో దేవుడు మనుష్య కుమారుని (యేసు)ని యందు చేసాడు.

బైబిలు పరమైన తత్వ జ్ఞానములో న్యాయము కేంద్రమైయున్నది. సిలువను నమ్ముటకు న్యాయమును అంగీకరించాలి మరియు నరకమును అంగీకరించాలి. న్యాయము (పరిశుద్ధత) లేకుండ ప్రేమకు అర్థం ఉండదు. న్యాయము లేకుండా, కృప అనవసరం. న్యాయము లేకుంటే, సిలువకు ఉద్దేశము లేదు. ప్రేమ మరియు పరిశుద్ధత కలసి వెళ్ళును. దోషం అయితేనేమి ఫరవాలేదు అనుకొంటె ఆ పక్షమున క్రీస్తు చని పోవుట వ్యర్థమే. పాపము కడుగబడాలి – ఉపేక్షించకూడదు (1 కొరింథీయులకు 6:11).

యేసు యొక్క నరావతారం, దానికదే, మనలను రక్షించలేదు. క్రీస్తు పరిపూర్ణ జీవితము కూడా మనలను రక్షించలేదు. యేసు యొక్క పరిపూర్ణ బోధలు, వాటికి అవే, మనలను రక్షించలేవు. అక్కడ రక్తముండవలయును: "... మరియు రక్తము చిందిపకుండ పాప క్షమాపణ లేదు" (హెబ్రీయులకు 9:22). అక్కడ మరణముండవలయును: "... ఒక మరణము అవశ్యమైనది" (హెబ్రీయులకు 9:15-17; చూడు 2:9; రోమీయులకు 5:10; కొలస్సయులకు 1:22).

యేసును మేకులతో సిలువకు కొట్టినది ప్రేమ కాదు – అది ప్రేమ మరియు న్యాయము. దేవుడు న్యాయవంతుడు. ఆయన న్యాయము తీర్చువాడై కూడా ఉన్నాడు. దేవుడు మంచి అయున్నాడు. ప్రశంసాయోగ్యమైన క్రియలవలన మానవుడు దేనిని చేయజాలకపోయెనో దానిని దేవుడు కృపచేత అనుగ్రహించాడు. అందువలననే యేసు బిగ్గరగా, "ఇది సమాప్తమైనది" అని చెప్పినాడు! ఆయన సిలువ మీద చనిపోయినప్పుడు, "ఆయన చేయనిదానికి ఆయన రుణపడని ఋణమును చెల్లించాడు; నేను చల్లించ లేని రుణమును కలిగియున్నాను."[2] యేసు మనలను లేక ఆయనను రక్షించుకొనగలడు. మనలను రక్షించుటకు ఆయన తనను అప్పగించుకొన్నాడు. మానవుల న్యాయాధిపతి మానవుల రక్షకుడైయుండును (యోహాను 5:22-27).

కావున, రక్షణ న్యాయం తీర్చుటతో ఆరంభమగును మరియు ముగియును. క్రీస్తునందు, మనం నీతిమంతులముగా తీర్చబడ్డాము. మనము పాపము చేసియున్నాము, కాని దేవుడు మనలను క్షమించాడు. దేవుని యొక్క న్యాయము మనకు విమర్శనాత్మకముగా ఉండును అది ఆశ్చర్యముగా క్రైస్తవులను కూడా తీసుకొనును!

## ప్రాయశ్చిత్తం మరియు ప్రత్యామ్నాయం

కల్వరియందు మధ్య సిలువ భాగము యేసునకు చెందినది కాదు; అది నీకు మరియు నాకు సంబంధించినది! ఆయన యొక్క సిలువ కార్యము *బదులుగా, ప్రతినిధిగా మరియు ప్రత్యామ్నాయంగా* ఉంది! మనకు చెందిన మరణమును క్రీస్తు తీసుకొన్నాడు; మరియు మనము ఆయన యొద్దకు వచ్చినప్పుడు మరియు ఆయనయందు నివసించితే, ఆయన అనుగ్రహించే క్షమాపణను మనము తీసుకొందుము. ప్రత్యామ్నాయము లేకుండా, సిలువ అనేది ఒక ధైర్యవంతుని యొక్క భయంకరమైన మరణమును గూర్చిన కథగా మాత్రమే ఉండును. మనలను మనము రక్షించుకొలేనందున, మనం రక్షింపబడాలంటె, ఎవరో ఒకరు మనలను రక్షించాలి.

నా రక్షణ కొరకు నేను ఏమి సమర్పించగలను? నా పాపమును! మనమేమైయుందుమో అన్నిటియందు దానికి యేసు పరిపూర్ణ ప్రత్యామ్నాయంగా ఉన్నాడు. నరుల కుమారులు దేవుని కుమారులగునట్లుగా దేవుని కుమారుడు మనుష్య కుమారుడాయెను. క్రీస్తు యొక్క రక్తము మొదట మన*కొరకు* ఇవ్వబడినది, మరియు తరువాత ప్రతి దినము *మనకు* ఇవ్వబడుచున్నది.

వేరొకరి శ్రమల ద్వారా మరియు బలిద్వారా ఒక వ్యక్తి లాభమును పొందగలడా? అవును? జీవితము తనకు తానుగా ప్రత్యామ్నాయపు భావంతో నింపబడియున్నది. అది తార్కికమైనది, న్యాయబద్ధమైనది మరియు లాభకరమైనది. పాత నిబంధన యొక్క బలియాగములు పద్ధతులు మనకు ఈ లోతైన సత్యము బోధిస్తున్నది. "బలిపశువు' ' స్పష్టమైన ఉదాహరణ. అందమైన యెషయా 53 ఈ ప్రత్యామ్నాయము యొక్క లోతైన భావమును బయలుపరచుచున్నది. ఆ లేఖన భాగం యొక్క ముఖ్యాంశం బలి. లోకారంభమునుండి వధించబడిన గొఱ్ఱెపిల్ల యేసు (ప్రకటన 13:8). దాని పేజీలన్నిటిలో, బైబిలు ప్రత్యామ్నాయమును స్థిరపరచుచున్నది.[3] యేసు పాపముగా చేయబడ్డాడు. ఆయన మనకొరకు పాపమాయెను. అలాంటి అన్యాయము మరియు న్యాయము సిలువ యొద్ద ఇప్పటివరకు అక్కడ లేదు!

అనీతిమంతులు ఏలాగు నీతిమంతులుగా చేయబడుదురు? మన నీతి ఒక "ప్రకటించబడిన నీతి" (చూడు రోమీయులకు 3:25, 26; KJV; ఫిలిప్పీయులకు 3:9; యాకోబు 2:23). ఎవరు తనకు తానుగా నీతిమంతుడని ప్రకటించుకోలేడు (రోమీయులకు 3:9, 10, 20). స్వయంగా నీతిమంతులుగా తీర్చబడుట అసాధ్యమైనది. న్యాయము తీర్చునది దేవుడు (రోమీయులకు 8:33), మరియు ఆయన దీనిని ఉచితముగా చేసాడు (రోమీయులకు 3:24). ఇది ఒక బహుమానము. ఒక బహమానం ఇచ్చువానిని మరియు పొందువానిని కలిగియుండును. ఒక బహుమానము అది బహుమానముగా స్వీకరింపబడువరకు అది బహుమానము కాదు. ముందుకు వెళ్ళితే, ఒక బహుమానము అది ఉపయోగించనంతవరకు అది ఒక బహుమానము కాదు. మనకు పాపమను ఒక సమస్య ఉన్నది. యేసు, మనకు బదులుగా, మనకు నీతి

ఇవ్వగలగిన ఒకే ఒక్కడు ఆయన మాత్రమే.

దేవుడు పాపమును ఉపేక్షించలేడు లేక తొలగించ లేడు. ఆయన మన పాపములను తన మీద వేసుకొని మరియు దానికొరకు ఆయన తనకుతానుగా శిక్షను వేసుకొన్నాడు. దేవుని యొక్క పరిశుద్ధత గౌరవించబడినది, మన పాపము శిక్షించబడినది, ఆయనకు విధేయులైన వారు విమోచించబడ్డారు. రక్షింపబడిన వారు నీతిమంతులుగా ఉండుటకు దేవుడు ప్రకటించినాడు. ఇది ఒక న్యాయమైన (న్యాయబద్ధమైన) ప్రకటన. అది "న్యాయము తీర్చబడిన న్యాయము."

ఈ పద్ధతియందు దేవుడు చెడ్డ ప్రజలను మంచిగాను మరియు లేదా దుష్ట ప్రజలను పరిశుద్ధముగాను చేయడం లేదు. క్రైస్తవులు విశ్వాసము గలవారు - పరిపూర్ణులు కాదు. మనము శోధించబడినాము. మరియు పాపులం; మనము తొలగించబడి యున్నాము (రోమీయులకు 3:9-12). క్రైస్తవులు ఇంకను భూమిమీద నివసిస్తున్నారు, కాల పరిధిలో ఉన్నాం మరియు శరీరమందు ఉన్నాం. శరీరమందు మంచిదేదియు నివసింపదని పౌలు చెప్పాడు (రోమీయులకు 7:18). క్రైస్తవులు యుద్ధమునందున్నారు ... అపవాదితో, పాపముతో మరియు స్వయంతో. ఎలాగైనా, వెలుగులో నడుచుకుంటున్న క్రైస్తవులు ఆయన రక్తము ద్వారా యెడతెగక శుద్ధీకరించబడుచున్నారు (1 యోహాను 1:7). దేవుడు క్రైస్తవులను నీతిమంతులని నియమానుసారముగా తీర్పును వినిపించాడు.ఎందువలనంటే, ఆయన తనకు తానుగాను, తన కుమారునియందు, శిక్షను భరించాడు, గనుక నీతిమంతులుగా యెంచబడినవారు సమస్తమైన ధర్మశాస్త్ర రుణంనుండి విడి పింపబడ్డారు. ఈ కార్యములో మనము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందియున్నాము మరియు క్రీస్తును ధరించుకొనియున్నాము (రోమీయులకు 6:3, 4; గలతీయులకు 3:26, 27). "నీతిమంతులుగా ప్రకటించుటకు" మన స్థితిలో మార్పులు మాత్రమే కాక, క్రమేణ, మన స్వభావములో మరియు ప్రవర్తనలో కూడా మార్పులు జరుగును.

ప్రాయశ్చిత్తం లేకుండా నీతిమంతులుగా తీర్చబడడం జరుగదు. కృప ఉచితముగా ఏమి యిచ్చునో దానిని విధేయతగల విశ్వాసము స్వీకరించును. సిలువ దేవుని చొరరాని రహస్యం, మన మనస్సులు సహితం నిలువులోతును కొలువలేనంత గొప్పది ప్రేమ. దేవుడు, వాస్తవమునందు, అర్థము చేసుకొనే ఎవరో ఒకరు కాదు, కాని ఆయన నమ్మకొదగ్గవారు .

క్రైస్తవ్యం యొక్క విమర్శకులు ప్రత్యామ్నయమును గట్టిగా ద్వేషించుదురు ఎందువలనంటే ప్రత్యామ్నాయం బలిని పెద్దదిగా బయలుపరచును. ఎలాగైనా, బైబిలు పరమైన మతసారాంశమంతా బలి పైన ఆధారపడి ఉంది. ఆదికాండమునుండి ప్రకటన గ్రంథమువరకు, పాపము కొరకు ఒక బలి జరగాలని దేవుడు నియమించాడు. యేసు ఒక మంచి బోధకుడుగా మాత్రమే కాక, ఒక లాభమునిచ్చే లేక ఒక సాధారణ వ్యక్తి - ఆయనే మన కొరకైన ఒక బలి. దేవుడు సమాధానపరచువాడు మరియు సమాధానపడువాడు. యేసు మానవత్వము యొక్క ప్రత్యామ్నాయ వ్యక్తి. ఆయన ఒక జంతు బలిని అర్పించలేదు; ఆయన తనను తాను అర్పించుకొన్నాడు. యేసును ప్రధాన

యాజకుడుగా మరియు బలిగా హెబ్రీ పత్రిక బయలుపరుస్తున్నది. ఒక రచయిత, "ఒక యాజకుడుగా మన పాపముల కొరకు తనను తాను అర్పించు కోవడము వలన క్రీస్తు మనలను రక్షించును"[4] అని చెప్పాడు. పాత నిబంధనలో, ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడచుటకు ప్రతి కుటుంబము ద్వారముల పైన దేవుడు రక్తమును చూడటం జరిగింది (నిర్గమకాండము 12:13). దేవునిచే రక్షింపబడ్డ ప్రతి ఒక్కరు దేవుని కొరకు కొనబడినవారు. మన శరీరములు దేవునికి చెందినవి మూడుసార్లు – సృష్టించడము చేత, విమోచించుట చేత, మరియు పరిశుద్ధాత్మ మనలో నివసించడం వలన.[5]

## ప్రాయశ్చిత్తం మరియు దత్తత

ఒక బిడ్డను తల్లిదండ్రులు దత్తతకు తీసుకొనుటలో మనము సహాయము చేయుటలో కలిగిన ఆనందము మన పరిచర్యలో మరొకటిలేదు. దత్తత పత్రములు సంతకము పెట్టబడిన తర్వాత, "ఈ బిడ్డ ఎంత ఆశీర్వాదము పొందియున్నదో అవగాహన చేసుకోలేదని" మనము ఆలోచించుదుము. దత్తత తీసుకొను అంశము క్రైస్తవ్యములో ఒక నిర్లక్షము కోణమును చూపును. ఈ అంశమును పఠించం మరియు మాట్లాడం కూడ.

దీనిని మార్చుకొని, పరిశుద్ధాత్మను గూర్చి మరియు మనలను దత్తత తీసుకోవడములో పరిశుద్ధాత్మ యొక్క పాత్రను గూర్చి నడిపింపబడినవారమై దానితో ప్రారంభించుటకు, మనం క్రైస్తవులమైనప్పుడు నీటి మూలముగా ఆత్మ మూలముగా తిరిగి జన్మించినాం అని జ్ఞాపకము చేసుకొందాం (యోహాను 3:3–7). ఆత్మ చేత నడిపింపబడినవారమై మనము దేవుని కుమారులమైయున్నాం. ఆయన దత్తపుత్రాత్మ. మన ఆత్మతో ఆయన సాక్షమిచ్చును (రోమీయులకు 8:14–18). ఇది మనలను "క్రీస్తుతో సహ వారసులనుగా" చేసెను. దేవుడు కుమారులను కోరుకుంటున్నాడు, బానిసలను కాదు. దేవుడు, పాత నిబంధనలో కాస్త దూరముగా ఉన్నవాడు, ఒక క్రైస్తవునికి "అబ్బా! తండ్రీ!" అయున్నాడు. ఈ సత్యము మన అవగాహనకు మించినది! విడుదల చేయడం దత్తతను సాధ్యపరచును! ఒక దేవుని బిడ్డ యొక్క హృదయమునందు పరిశుద్ధాత్మ "అబ్బా! తండ్రీ!" అని బిగ్గరగా ఉండి మొరపెట్టునని దేవుని పిల్లలకు వాగ్దానము చేయబడెను (గలతీయులకు 4:4–7).

ఆశ్చర్యమైన కృప! యేసు ద్వార మనలను దత్తత తీసుకొనుటకు కృపగల దేవుని చేత ముందుగా నిర్ణయించబడినది. మనలను దేవుడు తన ప్రియునియందు అంగీకరించాడు, అది ఏమనగా, యేసునందు. ఆయన రక్తము ద్వారా విమోచన కలుగుచున్నది. రక్షణ సువార్త సందేశమునకు లోబడుటవలన, వాగ్దానము చేయబడిన ఆత్మచేత మనము ముద్రింపబడియున్నాము (ఎఫెసీయులకు 1:3–14). లేఖనములలో యిది ఒక "శిఖరాభరణ" వచనం. ఇక్కడ మన గొప్ప విశ్వాసమునకు ఆధారమున్నది. దేవుని గొప్ప ప్రేమను యోహాను బయలుపరచాడు – అదేమనగా క్షమించబడిన పాపులు దేవుని కుమారులని పిలువబడుదురు. "యిప్పుడు మనము కుమారులం!' ' అని యోహాను చెప్పాడు (1 యోహాను 3:1, 2). ఎలాంటి ఒక లోతైన ఆలోచన!

ఎలాంటి ఒక గొప్ప అవకాశం! యిందులో రోమీయుల కుమారత్వం మరియు స్వాతంత్ర్యం గూర్చిన భావనను చూడగలం. స్వాతంత్రం! పునరుద్ధరించడం! దత్తత స్వీకారం! దేవునికి కృతజ్ఞతలు! క్రీస్తుని కోరుకొనుట అనగా విడుదలను కోరుకొనుట. మనం ఒంటరిగా జీవతపు యుద్ధమును గెలుచుటకు అసమర్థులం. మనము చేయలేని దానిని దేవుడు చేయగలడు, కావున మనం ఏమై ఉండగలమని ఆలోచించలేనంత వారముగా ఉందుము.

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచనలు

[1]చూడు ప్రకటన 5:6, 12, 13; 6:16; 7:9, 10, 14; 12:11; 13:8; 14:1, 4; 21:9; 22:1, 3. [2]రచయిత తెలియదు, "He Paid a Debt," *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [3]చూడు రోమీయులకు 5:5–10; ఎఫెసీయులకు 1:3–13; ఫిలిప్పీయులకు 3:7–10; హెబ్రీయులకు 2:9, 14–17; 7:25; 9:28; 10:10; 12:1, 2; 1 పేతురు 2:24; 1 యోహాను 2:1, 2. [4]Charles Hodge, *Systematic Theology*, vol. 2 (New York: Scribner, Armstrong, and Co., 1876), 555. [5]క్రైస్తవుని హృదయములో దేవుని మార్గములో జీవించుట (చూడు రోమీయులకు 8:9–11; 1 కొరింథీయులకు 6:19, 20).